# వెళ్ళిపోవాలి - by యం.యస్.నాయుడు

Back Home

ఈ పేజీని పంపండి

నీ సమక్షం లోంచి
కదిలెళ్ళలేను
నా నీడ కదలనంటోంది
అయినా వెళ్ళిపోవాలి

నీ నుంచి మరలి పోవటం లో
బలహీనురాలినౌతున్నాను
నా నీడ కన్నీరౌతోంది
అయినా వెళ్ళిపోవాలి

నీ దృష్టి నుంచి
కనుమరగవ్వలేకున్నాను
నీకై నా నీడ
పసిపిల్లై చేతులు చాపుతోంది
అయినా వెళ్ళిపోవాలి

నీ సన్నిధి లోంచి
ఒక్క అడుగైనా కదపలేకున్నాను
నీకై నా నీడ
గుండెల్ని బాదుకుంటోంది
అ..యి..నా వెళ్ళిపోవాలి!!

---

ఏమీ తోచక నా scrap book తిరగేస్తుంటే కనపడింది ఎప్పుడో టీనేజ్ లో డ్రీమింగ్ కిడ్ లాగ వున్నప్పుడు ఎక్కడో చదివి, ఎంతో నచ్చేయగా, అతికించుకున్న ఈ కవిత. మీకు కూడా నచ్చుతుందెమో చూడండి. -- SKU

మీ అభిప్రాయాలు రచ్చబండ లో తెలియచేయండి